క్లుప్తంగా

అసెంబ్లీ కోఆర్డినేటర్‌గా బండి శ్రీనివాస్



మహబూబాబాద్ రూరల్: లీడర్ షిప్ డెవలప్ మిషన్ మహబూబాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ కోఆర్డినేటరుగా కాంగ్రెస్ సీనియర్ నాయకుడు బండి శ్రీనివాస్ నియామకం అయ్యారు. ఏఐసీసీ ఆదివాసీ కాంగ్రెస్ చైర్మన్ శివాజీరావు మొఘె ఈమేరకు శనివారం ఉత్తర్వులు జారీ చేశారు.

రాష్ట్రస్థాయిలో 6వ ర్యాంక్



కేసముద్రం: ఇనుగుర్తి మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలకు చెందిన నలమాస సిరి అనే ఇంటర్ సెకండియర్ విద్యార్థిని, 2023–24 సంవత్సరానికి గాను తెలంగాణ గురుకుల డిగ్రీ కళాశాలలో ప్రవేశం పొందుటకుగాను, రాసిన ఎంట్రెన్స్ పరీక్షలో రాష్ట్రస్థాయిలో 6వ ర్యాంక్ సాధించినట్లు ప్రిన్సిపాల్ విజయలలిత తెలిపారు.

ఆరో రోజు కొనసాగిన సమ్మె

నెహ్రూసెంటర్/గూడూరు/నెల్లికుదురు/గార్ల/బయ్యారం: సమస్యలు పరిష్కరించాలని ఐకేపీ వీఓఏలు చేపట్టిన నిరవధిక సమ్మె శనివారం ఆరో రోజుకు చేరుకుంది. సమ్మెకు నాయకులు మద్దతు తెలిపారు. మహబూబాబాద్ నెహ్రూసెంటర్‌లో జరిగిన కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి సాధుల శ్రీనివాస్ మాట్లాడుతూ..వీఓఏల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. వారి సమస్యలను పరిష్కరించే వరకు పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు.

స్టీల్ గేటు వితరణ



గార్ల: మర్రిగూడెం వేంకటేశ్వరస్వామి దేవాలయంలో స్వామివారి గదికి గార్లకు చెందిన దాత తునగర్ విజయ్ దంపతులు రూ.25,000 వ్యయంతో స్టీల్ గేటును ఏర్పాటు చేయించారు. అదే విధంగా దేవాలయం ప్రాంగణంలో వేసవికాలంలో భక్తుల దాహార్తి తీర్చేందుకు చలివేంద్రంను సైతం ఆయన ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ భూక్యా బుజ్జి రాములు, తదితరులు పాల్గొన్నారు.

దళితుల అభ్యున్నతికి కృషి



చిన్నగూడూరు: దళితుల అభ్యున్నతి కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ రావు అన్నారు. మండలంలోని విస్సంపల్లి గ్రామానికి చెందిన దళిత సంఘం నాయకులు ఎమ్మెల్సీ రవీందర్‌రావును శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. కార్యక్రమంలో శరత్, ఉపేందర్, వెంకన్న, బాబు, మధు, ప్రశాంత్ తదితరులు ఉన్నారు.

నివాళి

గార్ల: మండలంలోని పినిరెడ్డిగూడెం గ్రామంలో బీఆర్‌ఎస్ మండల నాయకులు వంగూరి అనీల్ నానమ్మ కాశమ్మ ఇటీవల మృతిచెందడంతో శనివారం ఆమె చిత్రపటానికి ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే గార్లకు వస్తుండగా ఉండ్రాళ్ల లక్ష్మి ఇంటి వద్ద విద్యుత్ స్తంభం ఒంగిపోయి ప్రమాదకరంగా ఉండడంతో ఎమ్మెల్యే గమనించి కారు ఆపి వెంటనే విద్యుత్ ఏఈకి ఫోన్ చేసి ఈ ప్రాంతంలో కొత్త విద్యుత్ స్తంభం ఏర్పాటు చేయాలని ఆదేశించారు. మండల అధ్యక్షుడు లక్ష్మణ్‌నాయక్, ఎంపీపీ శివాజీచౌహాన్, సర్పంచ్ నూనావత్ జ్యోతి నరసింహ, తదితరులు ఉన్నారు.

మత సామరస్యానికి ప్రతీక రంజాన్

మతసామరస్యానికి ప్రతీక అయిన రంజాన్ వేడుకలను శనివారం జిల్లా వ్యాప్తంగా ముస్లిం సోదరులు ఘనంగా జరుపుకున్నారు. నూతన దుస్తులు ధరించి మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం పరస్పరం ఆలింగనం చేసుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. నమాజ్ అనంతరం ఖబ్రస్థాన్‌లో తమ పూర్వీకులకు నివాళులర్పించారు.

- సాక్షి నెట్‌వర్క్



దోర్నకల్‌లో ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు



తొర్రూరు: వేడుకల్లో పాల్గొన్న ముస్లింలు



గూడూరు: ఈద్గాలో నమాజ్ చేస్తున్న ముస్లింలు



నర్సింహులపేట: కొమ్ములవంచలో..



మరిపెడ: ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు



గార్లలో..



నెల్లికుదురు: మునిగలవీడు గ్రామంలో..



కురవి: శుభాకాంక్షలు తెలుపుకుంటున్న చిన్నారులు



పెద్దవంగర: కొరిపల్లిలో వేడుకల్లో ఉషాదయాకర్ రావు



బయ్యారంలో..



కేసముద్రంలో..

సీఎం అభినందనీయుడు

డోర్నకల్: సర్వమతాల సంప్రదాయలను గౌరవిస్తున్న సీఎం కేసీఆర్ అభినందనీయుడని తెలంగాణ యునైటెడ్ క్రిస్టియన్స్ అండ్ పాస్టర్స్ అసోసియేషన్ నియోజకవర్గ అధ్యక్షుడు జిల్లా అబ్రహం తెలిపారు. స్థానిక ఎస్సీబీసీ కాలనీలో శనివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. క్రైస్తవుల అభ్యున్నతి కోసం కృషి చేస్తున్న సాల్మన్‌రాజ్ పేరును క్రైస్తవ ఎమ్మెల్సీ పదవికి సిఫారసు చేయాలని సీఎంకు విజ్ఞప్తి చేశారు. హరీశ్‌కుమార్, డేవిడ్, విజయరాజ్, యోసేపు, అపరంజి పాల్గొన్నారు.

జయప్రదం చేయాలి

మహబూబాబాద్ అర్బన్: ఈనెల 29, 30న భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మానుకోట జిల్లా కేంద్రంలోని జరగనున్న రాజకీయ, విద్య వైజ్ఞానిక శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి గుగులోతు సూర్యప్రకాష్ శనివారం తెలిపారు. సింహాద్రి, మురళి, విష్ణు, రాహుల్, నితిన్ పాల్గొన్నారు.

ప్రత్యేక పూజలు

మహబూబాబాద్ రూరల్ : వైశాఖ మాస పూజావేడుకల్లో భాగంగా జిల్లా కేంద్రంలోని శ్రీరామ ఆలయంలో శనివారం అర్చకులు ఎంవీ.కృష్ణప్రసాద్ ఆధ్వర్యంలో శ్రీసీతారాములు, శ్రీఅలివేలుమంగ సమేత శ్రీవేంకటేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు జరిగాయి. ప్రకాష్, లావణ్య దంపతులు వస్త్రాలు సమర్పించారు. శ్రీవారిని శోభాయమానంగా అలంకరించి భక్తులకు దర్శనం ప్రారంభించారు.

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

కేసముద్రం: పేదల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పాటుపడుతుందని మహబూబాబాద్ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో 15మందికి సీఎం రిలీఫ్ ఫండ్ కింద రూ.4,85,500 చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.



సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే శంకర్‌నాయక్

ఆవిర్భావ దినోత్సవాన్ని పండుగలా చేయాలి

ఈనెల 25న బీఆర్‌ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని గ్రామగ్రామాన పార్టీ శ్రేణులు పండుగలా చేయాలని ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో పార్టీ నాయకులతో మాట్లాడారు. ఈనెల 25న నియోజకవర్గ స్థాయిలో 3వేల మందితో పార్టీ విస్తృతస్థాయి సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇట్టి సమావేశానికి ప్రతి ఒక్కరు గులాబీ రంగు చొక్కాలు, మహిళలు గులాబీ రంగు చీరలను ధరించి హాజరుకావాలన్నారు. ఈనెల 27న హైదరాబాద్‌లో జరగనున్న ప్లీనరీకి, ముఖ్య నాయకులు తరలిరావాలని ఆయన అన్నారు. అనంతరం మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు జానీ ఇంట్లో జరిగిన రంజాన్ వేడుకలకు ఎమ్మెల్యే హాజరయ్యారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ రావుల శ్రీనాథ్ రెడ్డి, సర్పంచుల ఫోరం జిల్లా అధ్యక్షుడు మాదారపు సత్యనారాయణరావు, రైతుబంధుసమితి మండల కోఆర్డినేటర్ ప్రవీణ్‌కుమార్, మండల ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, నాయకులు పాల్గొన్నారు.

దళారులకు ధాన్యాన్ని విక్రయించొద్దు



తొర్రూరు రూరల్: కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ప్రజాప్రతినిధులు

తొర్రూరు రూరల్: ప్రైవేట్ దళారులకు వరి ధాన్యాన్ని విక్రయించవద్దని ఎంపీపీ తూర్పాటి అంజయ్య, పీఏసీఎస్ చైర్మెన్ కాకిరాల హరిప్రసాద్‌రావు అన్నారు. మండలంలోని సోమారం, గుర్తూరు, ఖానాపురం, అమ్మాపురం, గోపాలగిరి గ్రామాల్లో పీఏసీఎస్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధ్యానం కొనుగోలు కేంద్రాలను శనివారం ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు తమడపెల్లి సంపత్, మెత్కూరి రవీంద్రాచారి, చెడుపాక ఉమారాణి, కడెం యాకయ్య, శ్రీనివాస్, ఎంపీటీసీలు మాధవి, శోభ, ఉప్పలయ్య, కిరణ్, సొసైటీ డైరెక్టర్లు ప్రకాష్‌గౌడ్, ప్రమీల, సీఈఓ మురళి పాల్గొన్నారు.

పెద్దవంగర: రైతులు పండించిన ప్రతీ వరి ధాన్యం గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని ఎంపీపీ ఈదురు రాజేశ్వరి, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ రామచంద్రయ్య శర్మ అన్నారు. శనివారం మండలంలోని పలు గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలను వారు ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు గాజుల శోభ, దుంపల జమున, పటేల్ నాయక్, రాజేందర్, పద్మ, ఎంపీటీసీలు ఎర్ర సబిత, బానోతు విజయ, తదితరులు పాల్గొన్నారు.

హామీలు నిలుపుకోని ప్రభుత్వాలు

కొత్తగూడ: ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిలుపుకోలేదని ములుగు ఎమ్మెల్యే సీతక్క ఆరోపించారు. శనివారం మండలంలోని ఓటాయిలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆమె మాట్లాడారు. గ్యాస్, పెట్రోలు, డీజిల్ ధరలు పెంచి కేంద్రం పేద, మధ్య తరగతి ప్రజల నడ్డి విరుస్తోందన్నారు. ఉద్యోగాలు అమ్ముకొని నిరుద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం అన్యాయం చేస్తోందన్నారు. అనంతరం బీఆర్‌ఎస్ పార్టీకి రాజీనామా చేసి వంద కుటుంబాలు సీతక్క ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఓడీసీఎంఎస్ వైస్ చైర్మన్ విధానాలు నచ్చక కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు వారు ప్రకటించారు. కార్యక్రమంలో ఎంపీపీ బానోతు విజయరూప్‌సింగ్, జెడ్పీటీసీలు పుష్పలత, రమ, నాయకులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న నాయకులు

గాలివానకు ఆగమాగం

పలు మండలాల్లో శుక్రవారం రాత్రి గాలివాన బీభత్సానికి వేల ఎకరాల్లో మామిడి తోటల్లో మామిడి కాయలు రాలిపడ్డాయి. వరి పంటతో పాటు ఉద్యాన వన రైతులు అపారంగా నష్టపోయారు. పలు చోట్ల చెట్లు విరిగి పడ్డాయి. నివాస గృహాల్లో రేకులు గాలికి పైకి ఎగిరి ఎక్కడ పడ్డాయో తెలియని దుస్థితి. విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. రాత్రి నుంచే విద్యుత్ సౌకర్యం లేకపోవడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. అసలే ఎండకాలం విద్యుత్ సౌకర్యం లేకపోవడంతో నరకం అనుభవిస్తున్నారు. ఈలాంటి దుస్థితి గతంలో ఎన్నడూ లేదని స్థానికులు చెబుతున్నారు.

- సాక్షి నెట్‌వర్క్



చిన్నగూడూరు: నేలవాలిన వరి



మరిపెడలో నేలకొరిగిన విద్యుత్ స్తంభం



నర్సింహులపేట: గొపతండాలో కూలిన భీముడి ఇల్లు



మరిపెడలో రాలిన మామిడి కాయలు



నర్సింహులపేట: పెద్దనాగారం స్టేజీపై విరిగిన స్తంభంను పరిశీలిస్తున్న ఎస్ఈ నరేష్



దోర్నకల్: గొల్లచర్ల సమీపంలో రోడ్డుపై విరిగిపడిన చెట్టు



కురవిలో నేల రాలిన మామిడి కాయలను చూపుతున్న రైతు

సంక్షిప్త సమాచారం

కార్మికులకు పింఛన్ రూ.6వేలు ఇవ్వాలి

కురవి: హమాలీ కార్మికులకు ప్రభుత్వం రూ.6వేల పింఛన్ ఇవ్వాలని సీఐటీయూ మండల కన్వీనర్ పోతుగంటి మల్లయ్య అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఈనెల 29వ తేదీన సీఐటీయూ ఆధ్వర్యంలో హమాలీ కార్మికుల చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు ఉపేంద్రచారి, లింగన్న, వెంకన్న, భిక్షపతి, సోమయ్య, సంపత్ పాల్గొన్నారు.

ఆదివాసీ జాతరలను అభివృద్ధి చేయాలి

కొత్తగూడ: ఆదివాసీ జాతరలను ప్రభుత్వం అభివృద్ధి చేయాలని గూడూరు శివాలయ చైర్మన్ ఏపూరు రవీందర్‌రెడ్డి కోరారు. శనివారం మండలంలోని బత్తులపల్లిలో జరుగుతున్న మూగరాజు చిర్రాజు దేవుని పండగకు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి రేకులు వేయించేందుకు రూ.5వేలు విరాళంగా గ్రామస్తులకు అందచేశారు. కార్యక్రమంలో ధర్మారెడ్డి, వెంకన్న, నరేష్, సురేందర్ పాల్గొన్నారు.

లెనిన్‌కు నివాళి

బయ్యారం/కేసముద్రం: మార్క్సిస్ట్ ఉపాధ్యాయుడు లెనిన్ జయంతి సందర్భంగా శనివారం ప్రజాపంథా ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు సూర్యం, సత్యం, మధుసూదనరావు, రవి, లచ్చయ్య, సబ్‌డివిజన్ కమిటీ కార్యదర్శి కన్మంతరెడ్డి భాస్కర్‌రెడ్డి, కట్టయ్య పాల్గొన్నారు.

ఆర్థికసాయం

నెల్లికుదురు: మండల కేంద్రానికి చెందిన నిరుపేద అయిన ఎల్లయ్య అనారోగ్యంతో మృతి చెందాడు. శనివారం మాజీ జెడ్పీటీసీ హెచ్ వెంకటేశ్వర్లు బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ.5వేల ఆర్థికసాయం అందజేశాడు. నాయకులు యాకయ్య, పూర్ణచందర్ పాల్గొన్నారు.

ముస్లింలకు సరుకుల పంపిణీ



మహబూబాబాద్: మత సామరస్యానికి ప్రతీక రంజాన్ పండుగ అని మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి అన్నారు. మున్సిపాలిటి పరిధిలోని 19 వార్డులో శనివారం నిరుపేద ముస్లింలకు పండుగ సరుకులను , డ్రైఫ్రూట్స్‌ను పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలిపారు.

గార్ల: మండలంలోని నిరుపేద ముస్లింలకు బీఎస్పీ ఇల్లందు నియోజకవర్గ అధ్యక్షులు బాదావత్ ప్రతాప్ శనివారం రంజాన్ పండుగ సరుకులను అందజేశారు. పార్టీ మండల అధ్యక్షుడు అజ్మీర వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

పరామర్శ

కేసముద్రం: మండలంలోని తావుర్యాతండా జీపీకి చెందిన భుక్యా చక్రు అనే రైతు ప్రమాదవశాత్తు కాలుజారి వ్యవసాయ బావిలో పడి మృతిచెందిన విషయం తెలిసిందే. ఈమేరకు శనివారం మాజీ కేంద్ర మంత్రి పోరిక బలరాంనాయక్ మృతుడి కుటుంబాన్ని పరామర్శించి, ఓదార్చారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు మేకల వీరన్నయాదవ్, మహేందర్‌రెడ్డి ఉన్నారు.

తండ్రికి తలకొరివి పెట్టిన కూతురు

కేసముద్రం: మండల కేంద్రానికి పసుల నాగయ్య (46) అనే వ్యక్తి శనివారం అనారోగ్యంతో మృతి చెందాడు. ఈమేరకు చిన్నకూతురు సింధూ, తండ్రికి తలకొరివి పెట్టి అంత్యక్రియలు నిర్వహించింది. మృతుడికి భార్య, ముగ్గురు కూతుర్లు ఉన్నారు. కాగా అంతకు ముందు ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ పంపించిన రూ.5వేల ఆర్థికసాయాన్ని, బీఆర్‌ఎస్ నేత నీలం దుర్గేష్ బాధిత కుటుంబానికి అందజేశారు. అదే విధంగా కేసముద్రంస్టేషన్‌కి చెందిన తొనుపునూరి వెంకటేశ్వర్లు మృతుడి కుటుంబానికి రూ.3వేల ఆర్థికసాయం అందజేశారు.

గౌరవ వేతనం ప్రకటించాలి

డోర్నకల్: రేషన్ డీలర్లకు గౌరవ వేతనం ప్రకటించాలని రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు తేజావత్ లక్ష్మానాయక్ కోరారు. స్థానిక అశోక్‌భవన్‌లో శనివారం మాట్లాడుతూ రేషన్ డీలర్లకు కమీషన్లు సక్రమంగా అందక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈనెల 25నుంచి జేఏసీ ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టనున్నట్లు తెలిపారు. నాయకులు అనిల్, వెంకటరెడ్డి, రజిని, రాజారాం, గురవయ్య పాల్గొన్నారు.

విశ్రాంత ఉపాధ్యాయుడికి సన్మానం



నెల్లికుదురు: ఇనుగుర్తి మండలం చిన్ననాగారంలోని 1985–86 పదో తరగతి పూర్వ విద్యార్థులు మండల కేంద్రంలోని జెడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలో తెలుగు మాస్టార్‌గా పనిచేసిన విశ్రాంత ఉపాధ్యాయుడు పంజాల సత్తయ్యను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు శ్యామల, అరుణ, కృష్ణమాచార్యులు, ఏస్పై వెంకన్న, వద్దిరాజు పెద్దవెంకన్న పాల్గొన్నారు.

‘న్యూడెమోక్రసీ’ ఆవిర్భావ దినోత్సవం

జిల్లా వ్యాప్తంగా శనివారం సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పార్టీ జెండాలను ఆవిష్కరించారు. పేదలపై జరుగుతున్న దోపిడీ అంతం కోసమే సీపీఐ న్యూడెమోక్రసీ ఏర్పడిందన్నారు. దోపిడీ వ్యవస్థను నిర్మూలించకుండా నూతన ప్రజాస్వామ్య విప్లవం, ప్రజలకు భూమి, భుక్తి, విముక్తి సాధ్యం కాదన్నారు.


- నెహ్రూసెంటర్/కురవి/దోర్నకల్/బయ్యారం/మహబూబాబాద్ రూరల్/నెల్లికుదురు/కొత్తగూడ/దంతాలపల్లి/గార్ల/తొర్రూరు/కేసముద్రం



నెహ్రూసెంటర్: జెండా ఆవిష్కరణ అనంతరం మాట్లాడుతున్న కొత్తపల్లి రవి



కొత్తగూడ: జెండా ఆవిష్కరిస్తున్న బూర్క వెంకటయ్య



బయ్యారం: వేడుకల్లో పాల్గొన్న నాయకులు



దంతాలపల్లి: బొడ్లాడ క్రాస్ రోడ్డు వద్ద జెండా ఆవిష్కరిస్తున్న నాయకులు



తొర్రూరు: జెండా ఆవిష్కరించి మాట్లాడుతున్న నాయకులు

నైపుణ్యాలు పెంపొందించుకోవాలి



వేసవి శిబిరంలో పాల్గొన్న ఆయా పాఠశాలల విద్యార్థినులు

తొర్రూరు: విద్యార్థులు నైపుణ్యాలు పెంపొందించుకోవాలని సంక్షేమ బాలికల గురుకులం ప్రిన్సిపాల్ జి. జయశ్రీ అన్నారు. శనివారం డివిజన్ కేంద్రంలోని సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో స్పార్కిల్స్ పేరిట వేసవి శిక్షణా శిబిరం ప్రారంభమైంది. వైస్ ప్రిన్సిపాల్ షీలా బేగం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తాగునీటి ఇక్కట్లు.. ఖాళీ బిందెలతో నిరసన



చిన్నగూడూరు: మండల కేంద్రంలోని వడ్డెర కాలనీలో నీళ్లు లేక కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. శనివారం కాలనీవాసులు ఖాళీ బిందెలతో రోడ్డుపై బైటాయించి నిరసన వ్యక్తం చేశారు. వారం రోజులు నుంచి తాగడానికి నీళ్లు లేక కనీస అవసరాలు తీర్చుకోలేక నానా ఇబ్బందులు పడుతున్నామని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేశారు. తమ సమస్యలు స్థానిక సర్పంచ్, కార్యదర్శికి ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదని తెలిపారు.